## 5 వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అడ్డ గూడూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజిన చౌదరి

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి జనవరి 24:** తెలంగాణ సాంఘిక, గిరిజన, బీసీ సాధారణ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అడ్డ గూడూరు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ చౌదరి శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. 4 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్ లైన్ లో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 01 న, అదే నెల 23 న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాల్ లా పిడిఎస్ రైస్ పట్టివేత



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి జనవరి 24 :** మహాదేవపూర్ మండలం కేంద్రం గుండా అక్రమంగా తలిస్తున్న 10 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నామని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. సిరివెంచ కు చెందిన జనగం సడవలి మరియు ఎస్డి వకీల్ అనే వ్యక్తులు బొలెరో వాహనంలో అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్న పి డిఎస్ బియ్యాన్ని నమ్మదగిన సమాచారం మేరకు మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించి పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.నిందితులపై 6 ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## శేరు పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజనం చేసే ప్లేట్లు గ్యాస్ సిలిండరు పంపిణీ



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 24:** శ్రీరంగాపురం మండల పరిధిలోని శేరుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాశన్న సాగర్ భోజనం చేసే ప్లేట్లను మరియు గ్యాస్ సిలిండర్ పాఠశాల యాజమాన్యానికి అందించారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, ఎంఈఓ హనుమంతు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, శ్రీరంగాపురం మాజీ సర్పంచ్ కురుమన్న,మండల కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటయ్య నాగరాజు, శివ,పర్వతాలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరండి

– ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకయ్య విజ్ఞప్తి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి జనవరి 24:** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నే పేద, మధ్య తరగతి విద్యార్థులు చేరాలని, అప్పుడే వారికి తగిన న్యాయం జరుగుతుందని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే .వెంకయ్య విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున అడ్మిషన్ల కోసం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కళాశాలలో గ్రంథాలయం, జాతీయ సేవా పథకం, అన్ని సబ్జెక్టులను బోధించే ఉపన్యాసకులు వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని కావున వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిజ్ఞాస, వ్యాస రచన, క్రీడలు, ఉన్నత విద్య తదితర రంగాల్లో విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి కళాశాల సిబ్బంది శాయ శక్తులా కృషి చేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకయ్య స్పష్టంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, ఉపన్యాసకులు బిల్ల రాజేందర్, మనోజ్ కుమార్, గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్య తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, సంతోష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని జువ్వాడి నర్సింగ్ రావు కు వినతి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 24:** మెట్ పల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో సెల్ టవర్ కట్టడాన్ని నిలిపివేయాలని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు కు వినతిపత్రం అందించారు. వెంటనే జువ్వాడి నర్సింగ్ రావు మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి సెల్ టవర్ పనులు నిలిపివేయాలని కోరారు. అనంతరం కాలనీ వాసులు మాట్లాడుతూ సెల్ టవర్ ద్వారా పరిసరాల ఇండ్ల లో ఉన్న కుటుంబ సభ్యులకు రేడియేషన్ ద్వారా అనారోగ్యానికి గురవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల శ్రీనివాస్, చైత్రం రమేష్, లింబగిరి, స్వామి, గుంటుక గంగాధర్ , సతీష్, తుమ్మనపల్లి రాంప్రసాద్, సత్యనారాయణ రవి శ్రీరాములు గౌడ్, అంజయ్య, గణేష్ రవీందర్, సురేష్, శ్రీనివాస్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

## సూరారం ఉన్నత పాఠశాలలో
# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమం




**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పుల్ ప్రతినిధి జనవరి 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా జనవరి ఒకటి నుండి జనవరి 31 వరకు నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 లో భాగంగా సూరారం పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా రవాణా శాఖ అధికారి మొహమ్మద్ సమ్దాని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ సుందర్ లాల్ పాఠశాల విద్యార్థులతో సమావేశమై మన దేశంలో మోటారు వాహనాలు పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయని, ఈ నవ నాగరిక ఆధునిక వేగవంతమైన సమాజం మరియు కంప్యూటర్ యుగంలో ప్రతి వ్యక్తికి మోటార్ వాహనం అవసరం అయినది కావున, మోటారు వాహనాలను సరైన కండిషన్ లో ఉంచుకొని వాహన డ్రైవర్లు నిర్లక్ష్య వైఖరిని మరియు అతివేగం వలన బాధ్యతారాహిత్యం గా రోడ్లపై వాహనాలు నడపడం వలన ఏర్పడే ప్రమాదాలను పిల్లలకు వివరించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలు మరియు ప్రమాదాలు జరగకుండా పాటించవలసిన జాగ్రత్తలు తమ కుటుంబాల్లో ఉన్న పెద్దలందరికీ తెలియజేయాలని హెల్మెట్ సీటు బెల్టు యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి హెచ్ఎస్ సూరారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం పురుషోత్తం రెడ్డి మరియు ఉపాధ్యాయ జరుపుల రవీందర్ సతీష్ వెంకటేశ్వర్లు గంగి శెట్టి వెంకటేశ్వర్లు, మేరీ బాయ్, కవితా దేవి సునీల్ చంద్రమౌళి నగేష్ పాఠశాల బోధనేతర సిబ్బంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# నన్ను గెలిపిస్తే నియోజక వర్గానికి 1000 కోట్లు తెస్తా

యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు – బుడిగె శ్రీకాంత్



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట జనవరి 24.:** ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం గ్రామ సభలు పట్టణాల్లో వార్డు సభలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్న నేపథ్యంలో, బి ఆర్ ఎస్ పార్టీ ప్రతిపక్ష ఎమ్మెల్యే గా ఉండి లబ్ధిదారుల ఎంపిక జాబితా నా లేక దరఖాస్తుల జాబితా నా గుర్తించకపోవడం సిగ్గు చేటు అని హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే, నాటి నుండి నేటి వరకు ప్రజల బాగోగులను పట్టించుకోకుండా గాలికి వదిలేసి హైదరాబాద్ లో కేసీఆర్ కు అటెండర్ గా, కేటీఆర్ కు పీఏగా, హరీష్ రావు డ్రైవర్ మాదిరి వ్యవహరిస్తూ నియోజకవర్గ అభివృద్ధిని మరిచిపోయారు. మరి మొన్నటికి మొన్న హుజురాబాద్ నియోజకవర్గం కేంద్రంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాడి కౌశిక్ రెడ్డికి చీరే సారెలు అందించి గాడిద మీద ఊరేగిస్తే కూడా బుద్ధి రాలేదు. హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన నువ్వు ఓటమిపాలయ్యే పరిస్థితుల్లో ప్రజలందరి సెంటిమెంటును ఆసరాగా చేసుకుని ఎమ్మెల్యేగా గెలిస్తే జైత్రయాత్ర కు రండి లేదంటే నా శవయాత్ర కు రండి అని చెప్పి ఓటర్లను బ్లాక్ మెయిల్ చేస్తే, నిన్ను హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు పాపం పోనీలే అని గెలిపించడం జరిగింది. గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధి కోసం 1000 కోట్ల నిధులు తెచ్చి ఇస్తానన్నారు మరి ఈ నియోజకవర్గానికి 1000 రూపాయలు కూడా తెచ్చిన దాఖలాలు లేవు. నీకు ఈ నియోజకవర్గ ప్రజల మీద అభివృద్ధి మీద నీకు నిజమైన ప్రేమ చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇక్కడున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు చొరవతో ముఖ్యమంత్రి సమయాన్ని తీసుకుంటాం, అందరం కలిసి ఈ నియోజకవర్గ ప్రజా శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడదామని తెలియజేశారు. పాడి కౌశిక్ రెడ్డి నువ్వు వెంటనే ఈ ఫోకస్ పాలిటిక్స్ ను మాని అభివృద్ధి వైపు కేంద్రీకరించి, మీ ఆలోచనలను ప్రజా బాగోగుల మీద కేంద్రీకరించాలని లేని పక్షంలో జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ పక్షాన రాబోయే రోజుల్లో నీకు సరైన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమనేని పరశురాం రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, సెక్రటరీ పైడిపల్లి వెంకటేష్, మారే పల్లి ప్రశాంత్, నాయకులు రావుల నందం, గాదే వీర గోపాల్, చింతల శ్రీనివాస్, బొక్కల గోపి, మేక మల్లయ్య మరియు వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోడుప్పల్ 15 వ డివిజన్ లో
# సుమారు 4 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

– ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయర్ అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్

– డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నాం

– కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి, జనవరి 23**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండుగౌడ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్ మాట్లాడుతూ 15 వ డివిజన్ ప్రజల ఆకాంక్షల మేరకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ఎలాంటి సౌకర్యాలు లేని 15 డివిజన్ నేడు అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు ఆదర్శవంతంగా మారిందని, మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సారథ్యంలో సుమారు 4 కోట్లకు పైగా నిధులతో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని,త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే నాలుగున్నర ఏళ్లలో 15వ డివిజన్ ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, భవిష్యత్తులో డివిజన్ ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ తమపై ఉండాలని అన్నారు. మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పాలకవర్గ సభ్యులకు కాంగ్రెస్ శ్రేణులకు డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, మున్సిపల్ అధికారులు వివిధ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోడుప్పల్ 5 వ డివిజన్ ప్రజలకు
# మెరుగైన వసతులు కల్పిస్తున్నాం : కార్పొరేటర్ పద్మా రెడ్డి

– 28 లక్షల నిధులతో బీటీ రోడ్డు పనుల శంకుస్థాపన.

– ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయర్ అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్.




**షణ్ముఖ వెలుగు,సిటీ ప్రతినిధి, జనవరి 24:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్ భూక్యా సుమన్, కాంగ్రెస్ బోడుప్పల్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ 5 వ డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని,ఫిష్ బిల్డింగ్ చౌరస్తా నుండి ఎన్ఐఎన్ కాలనీ చౌరస్తా వరకు సుమారు 28 లక్షల నిధులతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని అదేవిధంగా డివిజన్ లో అన్ని కాలనీలలో సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులు కూడా అతి త్వరలో పూర్తి చేస్తామని ఐదో డివిజన్ అభివృద్ధికి సహకరించిన మేయర్ అజయ్ యాదవ్ కు, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ కు పాలకవర్గ సభ్యులకు డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సింగిరెడ్డి అంజిరెడ్డి, సింగిరెడ్డి రాజు రెడ్డి, యాదిరెడ్డి,పబ్బు సత్యనారాయణ,మాధవరెడ్డి, మల్లికార్జున రెడ్డి, జంగారెడ్డి డివిజన్ నాయకులు,ఐ ఐ సీ టీ కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,పూర్ణిమ, శైలజ, కార్యదర్శులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

